విజయానికి ప్రతీక దసరా..

- నేడు విజయదశమి పర్వదినం
- శమీ పూజలు, రావణ దహనానికి ఏర్పాట్లు

కొత్తగూడెంటౌన్: మంచిపై చెడు సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి (దసరా) పండుగను ప్రజలు జరుపుకుంటారు. రాముడు రావణుడిపై గెలిచిన సందర్భం, అదే విధంగా పాండవులు వనవాసం వెళ్తూ తమ ఆయుధాలను జమ్మి చెట్టుపై ఉంచి, విజయం సాధించి తిరిగి వచ్చి తీసుకున్న రోజును విజయదశమిగా పిలుస్తారని వేదపండితులు చెబుతుంటారు. ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీనవరాత్రులు పదో రోజు విజయదశమినీ కలిపి దసరా అంటారు. దసరా పండుగను శనివారం ఘనంగా జరుపుకునేందుకు సర్వం సిద్ధమైంది. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పండుగరోజు శమీపూజ, రావణదహనం కార్యక్రమాలతో పాటు ఉదయం ప్రజలు వాహనపూజలను సైతం చేయిస్తారు. ఆలయాల్లో, జమ్మి చెట్టు వద్ద పూజలకు ఏర్పాట్లు చేయడంతో దసరా పండుగ సందడి నెలకొంది.

బొమ్మల కొలువు ప్రత్యేకం..
దసరా పండుగ రోజు బొమ్మల కొలువు పెట్టడం ఒక ఆనవాయితీగా వస్తుంది. అమ్మవారికి దసరాకు తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఆటలతో పాటు పాటలు అదేవిధంగా బొమ్మల కొలువు చేయడం ఆనవాయితీ.

శమీపూజ.. దసరా రోజు శమీపూజ ప్రత్యేకం. ఈ చెట్టును పూజిస్తే లక్ష్మీదేవి కటాక్షం ఉంటుందని పురాణాల్లో ఉంది.


కొత్తగూడెం రైటర్ బస్తీలో రావణదహనానికి సిద్ధం చేసిన వేదిక..

విజయదశమి రోజున శమీపూజతో అంతా మంచి జరుగుతుందని నమ్మకం. శ్రీరాముని కాలంలో రాముడు వనవాసం చేసినప్పుడు తన నివాసాన్ని జమ్మి చెట్టు చెక్కతో నిర్మాణం చేశారని అంటారు. శమీ అంటే శత్రువులను, పాపాలను నశింపజేసేదిగా పండితులు చెబుతున్నారు.

రావణ దహనం.. రైటర్‌బస్తీ, రామవరంలోని గణేష గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన శమీ పూజలతో పాటు రావణ దహనం కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఆయుధ పూజలు.. దసరా రోజున ఆయుధ పూజలు చేయడం ఆనవాయితీ. పండుగ రోజు వాహనాలు.. ద్విచక్ర, కారు, లారీ, ట్రాక్టర్, ఆటోలతో పాటు భారీ వాహనాలను సైతం ఆలయాల వద్దకు తీసుకెళ్లి పూజలు చేయిస్తారు.

అమ్మవారి ఆశీస్సులు ఉంటాయి..



ఆడపడుచుకులకు ఎంతో ఇష్టమైన పండుగ దసరా కాబట్టి, అందరూ ఈ పండుగను సంప్రదాయాలకు నిలయంగా భావిస్తుంటారు. దేవీశరన్నవరాత్రులు భక్తులు అమ్మవారికి పూజలు చేస్తారు. దసరాకు శమీపూజ, ఆయుధ పూజలు చేయడం అనేది ఆనవాయితీ. భక్తిశ్రద్ధలతో పూజిస్తే అమ్మవారి ఆశీస్సులు ఉంటాయి. మంచిపై చెడు సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగ జరుపుకుంటాం.
– రాధాకృష్ణ శర్మ, అర్చకులు, గణేష్‌టెంపుల్, కొత్తగూడెం

ఘనంగా కోటమైసమ్మ జాతర

ఇల్లెందురూరల్: దసరా ఉత్సవాలను పురస్కరించుకొని రేపల్లెవాడ గ్రామ పంచాయతీ నిజాంపేట కోటమైసమ్మ జాతర శుక్రవారం కనుల పండువగా ప్రారంభమైంది. కొలిచిన వారికి కొంగుబంగారం ఇచ్చే కోటమైసమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. రేపల్లెవాడ గ్రామపంచాయతీకి చెందిన మహిళలు ప్రదర్శనగా ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను అమ్మవారు ఆవహించింది. వారి నుంచి వెలువడే మాటలను భక్తులు శ్రద్ధగా ఆలకించారు. అనంతరం అమ్మవారికి ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజ చేశారు.


బోనాలతో ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

క్లుప్తంగా

బతుకమ్మ ఆటపాటలకు బహుమతులు

ఇల్లెందురూరల్: బొజ్జాయిగూడెం, పూబెల్లి గ్రామపంచాయతీలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్న మహిళలకు పీఏసీఎస్ చైర్మన్ మెట్టెల కృష్ణ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గురువారం రాత్రి ఆయా గ్రామపంచాయతీల పరిధిలోని 12 గ్రామ సంఘాలకు ఒక్కో సంఘానికి రూ.2,116 చొప్పున మొత్తం రూ.25,392 అందజేశారు. కార్యక్రమంలో చీమల వెంకటేశ్వర్లు, అల్లిక బొండ, అర్వ వెంకటేష్, కొర్స కోటయ్య, ఆవుల గోపి, కల్తి రమేష్, చింత నాగేంద్ర బాబు, శ్రీను, పర్షిక విజయ్, శివ, మాలోత్ చిట్టిబాబు, నరేష్, రఘు, మోహన్, వీర బోయిన వీరస్వామి, మధు, మెట్ల కోటయ్య, నర్సింహారావు, మెట్టెల వంశీ, గొగ్గెల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పాల్వంచ: మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఐఎన్‌టీయూసీ మిషన్ భగీరథ కార్మిక విభాగం నూతన కమిటీ శుక్రవారం పాత పాల్వంచలో కొత్వాలను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. సకాలంలో జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐలు అమలయ్యేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, పి.సుమన్‌రెడ్డి, ఎం.చంద్రశేఖర్, పాండురంగారావు, డి.ప్రభాకర్, టి.అనిల్‌కుమార్, ఎస్‌కె.అక్బర్, సాయి ప్రసాద్, డి.శాంతన్, వై.వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, వెంకటాచారి, కందుకూరి రాము, మధు, మహేష్ పాల్గొన్నారు.

గీత కార్మికులకు కిట్లు పంపిణీ

సూపర్‌బజార్(కొత్తగూడెం): వృత్తిలో భాగంగా గీత కార్మికులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తోందని, ప్రతీ కార్మికుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వృత్తి శిక్షణ పూర్తి చేసుకున్న 25 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ 3.5 లక్షల విలువైన కాటమయ్య కిట్లను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బీసీ సంక్షేమాధికారి ఇందిర, ఎక్సైజ్ సీఐ జయశ్రీ, చంద్రగిరి శ్రీనివాస్, ఎస్కె సాబీర్‌పాషా, సాంబయ్య, నరసింహారావు, లగడపాటి రమేష్ పాల్గొన్నారు.


లబ్ధిదారులతో ఎమ్మెల్యే కూనంనేని, అధికారులు

విలీన సభను జయప్రదం చేయండి..

జూలూరుపాడు: ఈనెల 20న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వై.గోపాల్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం జూలూరుపాడులో విలీనసభ వాల్‌పోస్టర్లను భవన నిర్మాణ కార్మికులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఐఎఫ్‌టీయూను టీయూసీఐలోకి విలీనం చేస్తున్న సందర్భంగా జరిగే సభకు కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాయల సిద్ధు, ఏదులాపురం రాజు, జబ్బార్, దేవరకొండ ప్రేమ్, జబ్బా నారాయణ, కొండా క్రిష్ణయ్య, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

టేకులపల్లి: రుణమాఫీ అయిన తరువాత రుణాలు తీసుకున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని బేతంపూడి సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ లక్కినేని సురేందర్‌రావు అన్నారు. ఈ మేరకు సొసైటీ ద్వారా రుణాలు పొంది రుణమాఫీ అయిన వారికి శుక్రవారం తిరిగి రుణాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బానోతు ఇస్తారి, లక్ష్మీనారాయణ, ఉల్లోజు ఉదయ్, సీతఓట పాన్నోజు ప్రేమాచారి, కందుల వెంకటేశ్వర్లు, గురుమూర్తి, హుస్సేన్, హీరా పాల్గొన్నారు.

జమ్మి మొక్క నాటిన సింగరేణి జీఎం

ఇల్లెందు: పట్టణంలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో శుక్రవారం ఏరియా జీఎం జాన్ ఆనంద్ జమ్మి మొక్క నాటారు. ఇటీవల 'సాక్షి'లో దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్న మైదానంలో జమ్మి మొక్కలేని వైనంపై కథనం ప్రచురితమైంది. మైదానంలో జమ్మి మొక్కలు నాటుతామని హామీ ఇచ్చిన జీఎం మొక్క నాటి హామీని నిలబెట్టుకున్నారు. వచ్చే దసరా పండుగ నాటికి మైదానంలో మరిన్ని జమ్మి మొక్కలు నాటించనున్నట్లు జీఎం చెప్పారు.



మొక్క నాటుతున్న జీఎం జాన్ ఆనంద్

అభివృద్ధిపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య

జూలూరుపాడు: ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిపై మంత్రులు దృష్టి సారించాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జూలూరుపాడులో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాటలు తప్ప, చేతలు ఏమీ లేవని విమర్శించారు. సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభించామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా గోదావరి జలాలు అందించలేదని ఎద్దేవా చేశారు. జిల్లాలోని ప్రతీ ఎకరానికి సీతారామ నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, పేదల సొంతింటి కలను నెరవేర్చేలా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. జూలూరుపాడులో శాశ్వత వ్యవసాయ మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ముద్దా భిక్షం, నాయిని రాజు, కెచ్చల కల్పన, ఏదులాపురం గోపారావు, బానోత్ ధర్మా, మాచర్ల సత్యం, అమరలపూడి రాము, ప్రభాకర్, భాస్కర్, ఈసం శంకర్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

చర్యలు తీసుకోండి..

కొత్తగూడెంఅర్బన్: పట్టణంలో బస్టాండ్ ఎదురుగా మధురబస్తీలో నిబంధనలు పాటించని భవన నిర్మాణ యజమానిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అనుమతులు లేకుండా సెల్లార్ నిర్మాణంపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా నోటీసులు జారీ చేయడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. మాలోత్ వీరు నాయక్, సాయి, నాగుల రవికుమార్, శంకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

పొదల్లోకి దూసుకెళ్లిన కారు

సుజాతనగర్: ఓ కారు అదుపు తప్పి శుక్రవారం తెల్లవారుజామున నాయకులగూడెం గ్రామ సమీపంలో పొదల్లోకి దూసుకెళ్లింది. వివరాలు.. పాల్వంచకు చెందిన ఎస్.ప్రభాకర్ ఖమ్మం నుంచి పాల్వంచ వెళ్తున్నాడు. ఈ క్రమంలో నాయకులగూడెం గ్రామ సమీపాన మూలమలుపు వద్దకు రాగానే నిద్రమత్తులోకి జారుకున్నాడు. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లింది. సమాచారం అందుకున్న ఎస్సై జుబేదాబేగం సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని కారులో ఇరుక్కొని పోయిన ప్రభాకర్‌ను బయటకు తీశారు. అతడి స్నేహితునికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా, వచ్చిన అతని సాయంతో ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.


ప్రమాదానికి గురైన కారు

గుట్టుగా మట్టి తరలింపు


యానంబైల్ గ్రామ సమీపంలో రాత్రి వేళ మట్టిని తరలిస్తున్న దృశ్యం

పాల్వంచరూరల్: అక్రమార్కులు రాత్రిపూట గుట్టుగా మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. మండల పరిధి యానంబైల్ గ్రామ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా రెండు, మూడు రోజులుగా ఓ రైతు పంట పొలంలో నుంచి లారీల ద్వారా మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గురువారం రాత్రి స్థానికుల ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సుధాకర్ మట్టిని తరలిస్తున్న లారీని పట్టుకుని కిన్నెరసాని పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. తెల్లవారుజామున లారీని పోలీసులు వదిలివేయడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమైన ఎస్ఐ బి.సురేష్‌ను వివరణ కోరగా... గత రాత్రి మట్టి లారీలను పట్టుకున్నామని, అనుమతులపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు.

అనుమతులు ఇవ్వలేదు: తహసీల్దార్
మండలంలో మట్టి తరలింపుకు ఎవరికీ ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తహసీల్దార్ వివేక్ తెలిపారు. అక్రమంగా మట్టిని తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యానంబైల్ గ్రామసమీపంలో మట్టిని రవాణా చేస్తున్నట్లు సమాచారం రాగా చర్యలు తీసుకోవాలని మైనింగ్ ఏడీఈ సూచించినట్లు తెలిపారు.